క్లుప్తంగా

బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి



జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్‌లో ఎవరికి టికెట్ వచ్చిన బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని బీజేపీ నాయకుడు డాక్టర్ బిలోజీ నాయక్ స్పష్టం చేశారు. మండలంలోని లక్ష్మాపూర్‌లో ఆదివారం పార్టీ బంజారా నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సారి నిజామాబాద్ రూరల్‌లో బీజేపీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. రూరల్‌లో అత్యధికంగా ఉన్న బంజారాలు బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాదవత్ కిషన్‌నాయక్, మండల అధ్యక్షుడు రాంజీనాయక్, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తిరుపతి, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు దినేష్, సంతోష్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు కొమురంభీం



నిజామాబాద్ రూరల్: అందరికీ ఆదర్శప్రాయుడు కొమురంభీం అని వైస్ ఎంపీపీ అన్నం సాయిలు పేర్కొన్నారు. రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో ఆదివారం కొమురం భీం జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో కొమురంభీం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేశారని గుర్తుచేశారు. సర్పంచ్ రాంగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మధుకర్ రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: బీజేపీ సీనియర్‌నాయకుడు పంచరెడ్డి లక్ష్మన్, బీజేపీ కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులు బీఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు. నాయకులు దారంసాయిలు,మల్లేష్ యాదవ్, ఆకుల శ్రీశైలం,ముత్యాలు, సంతోష్, బాల్‌కిషన్, ఆకుల శ్రీను, ప్రవీన్‌గౌడ్,పంచరెడ్డి,సురేష్, రంగు సీతారం తదితరులున్నారు.

ఘనంగా మహర్నవమి వేడుకలు



నగరంలోని శ్రీనగర్‌కాలనీలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు



లలితాంబ ఆశ్రమాలయంలో మహిషాసురమర్ధినిగా దర్శనమిస్తున్న అమ్మవారు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దేవి నవరాత్రి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహర్నవమి సందర్భంగా అమ్మవారు మహిషాసురమర్దిని దేవి(మహాగౌరి)గా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాతకు చక్కెరపొంగలిను ప్రసాదంగా సమర్పించారు. అలాగే పలు దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం దేవి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. మరికొన్ని చోట్ల భక్తులకు అన్నదానం చేశారు.



నిజామాబాద్ నగరంలో..



పెద్ద రాంమందిర్‌లో..

సర్పల్లితండాలో దసరా వేడుకలు

సిరికొండ: మండలంలోని సర్పల్లితండా జీపీ పరిధిలో గల శ్రీ త్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయం వద్ద ఆదివారం విజయ దశమి (దసరా) వేడుకలు నిర్వహించారు. మహర్నవమి రోజున ఆలయం వద్ద దసరా వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసందర్భంగా ప్రజలు జమ్మి వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. ఒకరికొకరు బంగారం పెట్టుకొని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సర్పల్లి తండా, పెద్దవాల్గోట్ సర్పంచ్‌లు వసంతచందర్ నాయక్, గంగదాసు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సర్పల్లి తండాలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

తల్లితో తాను సైతం..



దసరా పండుగను పురస్కరించుకుని నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో వాహనాలకు కట్టే నిమ్మకాయలు, దిష్టిబొమ్మలు విక్రయించే తోపుడు బండిలో చిన్నారిని తీసుకెళ్తున్న తల్లి.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌లో గ్రామపంచాయతీ కార్మికులకు దసరా పండగ కానుకగా ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, కార్యదర్శి నర్సయ్య ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. కారోబార్ వెంకటరమణ, వార్డు సభ్యులు కుందేటి శ్రీను, నాయకులు మండపల్లి మహేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



పాంగ్రా బ్యాంక్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సిరికొండ/నిజామాబాద్‌సిటీ/ఇందల్వాయి: జిల్లా కేంద్రంతోపాటు సిరికొండ, ఇందల్వాయి మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళ బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ఆడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.



నల్లవెల్లి గ్రామంలో భారీ బతుకమ్మ వద్ద మహిళలు



నారాయణపల్లె గ్రామంలో..

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి



గుండారం గ్రామంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



బీఆర్ఎస్‌లో చేరిన వారితో రూరల్ ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. రూరల్ మండలంలోని గుండారం గ్రామంలో ఆదివారం ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని, భారీ మెజార్టీతో గెలింపించాలన్నారు. సర్పంచ్ లక్ష్మన్ రావు, ఐసీడీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ అనుష ప్రేమ్‌దాస్ నాయక్, జెడ్పీటీసీ బొల్లెంక సుమలత, గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, మండల అధ్యక్షుడు మధుకర్ రావు పాల్గొన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరంలోని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో ఆదివారం జిల్లా ఏకలవ్య సేవా సమితి సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాభి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల సంఘాలతో మమేకమై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నాయకులు దాసరి గోపాల్, నాయుడు, సాయన్న, పాపయ్య, వనం రాము, భోజన్న, సాయిలు, నడిపి సాయిలు, గంగమ్మ, శంకరమ్మ, రాధమ్మ, రాజ్‌కుమార్, ఓంకార్, పునీత్, చారి, డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, మధుకర్‌రావు, మొగిలి, శ్రీధర్ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు తలుచుకుంటూ..

- డిచ్‌పల్లి నుంచి నిజామాబాద్ వరకు పోలీసుల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

డిచ్‌పల్లి: సమాజంలో శాంతి స్థాపనకు అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీస్ అమరుల త్యాగాలు మరవలేమని అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.గిరిరాజు అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డిచ్‌పల్లి పీఎస్ నుంచి నిజామాబాద్ వరకు నిర్వహించిన ర్యాలీని మొదట అదనపు డీసీపీ గిరిరాజు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ అమరవీరులను తలుచుకుంటూ వారందించిన స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని తెలిపారు. బైక్ ర్యాలీలో ఏసీపీలు ఎం.కిరణ్ కుమార్, కేఎం.కిరణ్ కుమార్, సీఐలు కె.కృష్ణ, బి.నరహరి, ఎస్.సతీశ్ కుమార్, వి.వెంకట్ నారాయణ, జి.శ్రీనివాస్‌రాజ్, చందర్ రాథోడ్, సీటీసీ శివరామ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పల్ నాయుడు, డిచ్‌పల్లి ఎస్సై మహేశ్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని అశోక్‌వీధిలో నివాసముంటున్న నిరుపేదైన ఆలువాల తులసిదాస్ ఇటీవల అనారోగ్యానికి గురైయ్యాడు. దీంతో బాధితుడికి వైద్య చికిత్స కోసం ఆదివానం శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి సభ్యులు రూ.పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. అధ్యక్షుడు వంగల రమణాచారి, భూషన్‌చారి, రవీందర్, శ్యామ్, పూర్ణచందర్, ప్రసాద్, ప్రవీణ్ ఉన్నారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో ఊరేగిస్తామన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,900	వెండి (కిలో)	77,500
22 క్యారెట్స్	57,812	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్ ధరలు (కిలోకు)		డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	25	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	60	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భగవంత్ కేసరి(తెలుగు)-10.25,1.20, 4.15,7.20,10.30

స్క్రీన్-2 లియో(తెలుగు)-10.05,4.25, 10.40
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-1.05, 7.30

స్క్రీన్-3 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 9.55, 4.20,10.45
లియో(తెలుగు)-1.15,7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 లియో(తెలుగు)-11.55,3.20, 6.45, 10.10

స్క్రీన్-2 భగవంత్ కేసరి(తెలుగు) - 12.25,3.35,7.00,10.25

స్క్రీన్-3 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-11.10,6.10
భగవంత్ కేసరి(తెలుగు)-2.45
యారియన్-2(హిందీ)-9.45

స్క్రీన్-4 యారియన్-2(హిందీ)-3.25
గణపతి(హిందీ)-6.35
లియో(తెలుగు)-9.30

దేవి టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)

నటరాజ్ గణపతి(హిందీ)

లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)

విజయ్ లియో(తెలుగు)

బీజేపీ శ్రేణుల సంబురాలు



సుభాష్‌నగర్: నగరంలో ఆదివారం బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ధన్‌పాల్‌సూర్యనారాయణగుప్తాను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, బాణాసంచా కాలుస్తూ, స్వీట్లు పంచుతూ సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

బోధన్‌టౌన్(బోధన్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా ప్రజలకు చేరాలంటే రాష్ట్రంలో ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. పట్టణంలోని రాకాసీపేట్‌లో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ, ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని, అవినీతి అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారీ, బాలరాజు పాల్గొన్నారు.

యువత సేవామార్గంలో నడవాలి

బోధన్‌టౌన్(బోధన్): యువత సేవామార్గాన్ని అలవర్చుకోవాలని పాస్టర్ సుధాకర్ అన్నారు. పట్టణంలోని ఆచన్‌పల్లిలోగల సీఎస్ఐ చర్చిలో ఆదివారం యూత్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడుచుకొని మంచి పేరును సంపాదించుకోవాలని సూచించారు. పాస్టర్ ప్రభాకర్ తదితరులున్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు 'ఇంటింటికీ కాంగ్రెస్' ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల సంక్షేమం కోసమే అని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు పాషా, కౌన్సిలర్‌లు శ్రీకాంత్‌గౌడ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు నవీన్, నాయకులు దాము, ప్రమోద్, సాయి కృష్ణ, రిజ్వాన్ పాల్గొన్నారు.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి మహేందర్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: బాల్కొండ మాజీ ఎమ్మెల్యే గడ్డం మధుసూధన్‌రెడ్డి కుమారుడు, న్యాయవాది గడ్డం మహేందర్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. ఆర్మూర్‌లోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తండ్రి స్ఫూర్తితో, అనుచరుల కోరిక మేరకు ప్రజలకు తనవంతు సేవ చేయాలన్న ఆశయంతో క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాన్న స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు ఇప్పటికీ తాను చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలో వెల్లడిస్తామన్నారు.